


శ్రీ షిర్డీ సాయిబాబా



ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య సార్



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

# శ్రమతో సేవ – సేవతో కైవల్యం మాసపత్రిక


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్
ఎడిటర్: గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

**నేపథ్యం: నిష్కామ కర్మ – విశ్వ గురు సేవ**

సంపుటి: 01 సంచిక: 04
04-November-2017


శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన “శ్రమతో సేవ – సేవతో కైవల్యం” ను అనుసరించి మా జన్మలు ధన్యము గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి వాదా బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

**గమనిక** : ఎవరైనా ఈ e-magazine లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

**శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం**

http://saimastersevatrust.org/Speeches/sir_Warning.mp3

**స్వామిని, విశ్వ గురుని శ్రద్ధగా సేవించుకోవాలనుకునే వారు తీసుకోవలసిన ఎన్నో జాగ్రతలు అనుభవజ్ఞులైన శ్రీ సార్ ఈ speech లో చెప్పి రికార్డు చేయించి మానకు హృదయగతం చేసుకోనే అవకాసం కల్పించారు.**

**“పరోపకారాయ ఫలంతి వృక్షాః / పరోపకారాయ దుహంతి గావః / పరోపకారాయ వహంతి నద్యః / పరోపకారార్ధ మిదం శరీరం ! “**

## సాయి శివ తనకు శ్రీ సుబ్బరామయ్య సార్ తో గల అనుభవాలను ఇలా పంచుకుంటున్నారు

మాది ఖమ్మం జిల్లా, దమ్మపేట గ్రామం. మా తల్లిదండ్రుల పేర్లు లక్ష్మి, శ్రీరామ శాస్త్రి గార్లు. శ్రీ భరద్వాజ మాస్టర్ గారిని దర్శించుకున్నప్పుడు మాస్టర్ గారు “సత్సంగం చేయండి, నేను వస్తాను” అని చెప్పారు. అదే మాస్టర్ ఇచ్చిన దీక్షగా మా అమ్మగారు నిత్య సత్సంగాలు చేస్తున్నారు. ఒకసారి మా అమ్మగారికి అనారోగ్యమై మంచం దిగకూడదని చెప్పారు. అందువలన మా అమ్మగారు నన్ను కడుపుతో ఉన్నదగ్గర నుండి శ్రీ మాస్టర్ రచనలు నిరంతరం పారాయణ చేసేవారు. నాకు చిన్నప్పటి నుండి శ్రీ మాస్టర్ గురించి తెలిసినా, వారి రచనలు చదివినా వాని భావం పెద్దగా హృదయ గతం కాలేదు. అంతేగాక నాకు 8 వ తరగతి దాకా క్లాసు మార్కులు కూడా అంతంత మాత్రమే (Maths లో 25 మార్కులకు 10 మార్కులు వచ్చేవి!). నేను హైదరాబాద్ లో ఇంటర్ చదువుతుండగా కాలేజీకి వెళ్లి వచ్చే సమయానికి నా శారీరక పరిస్థితుల వల్ల నీరసంగా ఉండి ఏమీ చేయలేక పోయేవాడిని. అప్పుడు మా అమ్మగారు క్రింది విధంగా సలహా ఇచ్చారు.

- రోజూ ఒక అరగంట అవధూత లీల, సాయి లీలామృతం, శ్రీ గురు చరిత్రలో కొంత చదవటం
- అన్నం తినే ముందు ఒక్క ముద్ద బాబాకు నివేదించి కాకటలికి సమర్పించి మిగిలిన అన్నాన్ని సాయి ప్రసాదంగా తినటం
- ఇష్టమైన పదార్ధం వదిలి వేస్తే శ్రద్ధ ఉంటుందని మాస్టర్ చెప్పినందు వలన అలా చేయటం


నాకు చేయాలనిపించి అప్పట్లో స్వీట్స్ వదలి మా అమ్మగారు చెప్పినట్లు చేయటం ప్రారంభించాక శ్రీ మాస్టారి చరిత్రలు క్రొత్తరీతిలో అర్ధమవటం ప్రారంభించాయి. శారీరిక, మానసిక అలజడులన్నీ పోయి చదువుకోగలిగాను. శ్రీ మాస్టర్, సాయిబాబా కృప ధారగా వర్షిమ్పినట్లు మాస్టారి చరిత్రలు హృదయపూర్వకంగా చదివేవాడిని. వాని ఫలితమా, కృపా అన్నట్లు శ్రీ నాంపల్లిబాబా గారి సన్నిధి లభించింది. శ్రీ మాస్టరి చరిత్రలు చదువుతూ నా లోపాలను సరిదిద్దుకోనుటకు, బాబాపై ఆధారపడుటకు చాలా సమయాలలో ఏకాహ పారాయణాలు నిరాహారంగా చేయటం, శ్రీ నాంపల్లిబాబా గారి దగ్గరకు చాలా తరచుగా వెళ్ళుతుండటం చేసేవాడిని. పరీక్షలు దగ్గర పడుతున్నప్పుడు కూడా అప్పుడప్పుడు ఇలా చదువుతూనే గడిపేవాడిని. చదువుపై శ్రద్ధ వహించాలన్న భావం వుండేది కాదు.

## సార్ తో ప్రధమ పరిచయం , మొదటి సందేశం:

ఇంటర్ తర్వాత పాల్వంచ engg కాలేజీలో ECE సీటు వచ్చింది. అప్పటికి **నా అభిప్రాయంలో ఒకే ప్రక్క ఈ చదువులన్నీ పొట్టకూటి చదువులు అంత ముఖ్యమైనవి కావు. భగవంతుని మన పూజ పారాయణతో మెప్పించాలని.** మరొక ప్రక్క పాల్వంచ కాలేజీ అంత పెద్ద కాలేజీ కాదు ఇక్కడ చదవటం గాక ఒక సంవత్సరం కష్టపడి IIT కి ప్రిపేర్ అవ్వాలని. ఒక సరైన అవగాహనలేని ఈ రెండు అభిప్రాయలతో ఉన్నాను. మా నాన్నగారు EAMCETలో సీట్ వస్తే శ్రీ వెంకయ్య స్వామి వద్ద నిద్ర చేస్తామన్న మ్రొక్కునునుసరించి గొలగమూడి వచ్చి మూడు నిద్రలు చేసాము. అప్పుడు నా శక్తి మేరకు స్వామిని ప్రార్ధించి శ్రీ సుబ్బరామయ్య సార్ తో పెద్దగా



శ్రీ షిర్డీ సాయిబాబా



ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య సార్



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

పరిచయం లేకున్నా శ్రీ సార్ ద్వారా నాకు అవసరమైన సందేశం (నా దృష్టిలో ఆధ్యాత్మిక సాధనకు ఉన్నతికి అవసరమైన సందేశం) ఇప్పించమని చెప్పుకుని తిరిగి ఇంటికి వచ్చే ముందు శ్రీ సార్ ను కలిసాము. సార్ **''వెంకయ్యస్వామి నీకు పాల్వంచ engg కాలేజీ లో సీట్ ఇప్పించారు. కనుక ఆ పనిని టాప్ మోస్ట్ గా క్షుణ్ణంగా ఆయనను మెప్పించేంతగా చేయటమే అయన (భగవంతుని) సేవ"** అని చెప్పారు. ఇది ఎంత చిత్రమో నాకప్పుడు అవగతం కాలేదు. నేననుకున్న ఆధ్యాత్మిక సందేశమో లేక IIT కోచింగ్ రెండూ ప్రక్కన పెట్టి ఇప్పుడు పాల్వంచ కాలేజీ లో సీట్ ఇచ్చినది స్వామే అని చెప్పి, స్వామి ఇచ్చిన దానిని ఆయనకు మెప్పించేలా చేయాలనే దివ్య సందేశం ఇచ్చారు.

**సార్ మొదటి Letter (పూర్ణ సందేశం: నా సంస్కారానికి తగ్గ బోధన (దక్షత)):**

కానీ అప్పటివరకు ఉన్న అలవాటు, అవగాహన అనుసరించి పాల్వంచ కాలేజీ కి వెళ్లి చేరాక మాస్టారి వి మరెందరో మహాత్ముల చరిత్రలెన్నో పాల్వంచ తీసుకు వెళ్ళాను. ఇంతలో శ్రీ సుబ్బరామయ్య సార్ నుండి నేను అడిగిన ("నిష్కామ కర్మ శ్రీ అనంతాచార్యులు ఎలా చేసారు?") అన్న ఆద్యాత్మిక సందేశానికి ప్రతిగా ఒక లెటర్ వచ్చింది. అందులో నా ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ సార్ **"భగంతుడు నీకు నిర్దేశించిన పని చదువును నీ ఆశ్రమ ధర్మాన్ననుసరించి బ్రహ్మచర్యంతోనూ, ఇంద్రియ చాపల్యాలకు, చిరుతిండ్లకు దూరంగా ఉండి ఆచరిస్తే లక్ష్యసిద్ధి కుదురుతుందనీ, మొహమాటాలకు లొంగక బురదలో లాగే ఫ్రెండ్స్ నుండీ దూరంగా ఉంటూ చక్కని చదువునే ముఖ్య పూజగా సాధించి ఆ విద్య ద్వారా నిష్కామ కర్మ చేయమని"** వ్రాసారు. నేను కోరకనే నా జీవితానికి తగ్గ సందేశాన్ని ప్రసాదించారు. (ఈ సూచికలో మొదటి లెటర్ గా దీనిని జత పరచడమైనది.)

అప్పటినుండి నాకు తెలియకనే నేను సార్ లెటర్స్ లను పారాయణలా మరలా మరలా చదువుకుని జీర్ణించుకుని ఆచరించాలనే బుద్ధి కలిగించారు. అందులో వచ్చే ఒడుదుడుకులను కూడా తన అద్భుతమైన శైలిలో భౌతికంగా వాచా బోధ ద్వారా, లెటర్స్ ద్వారా, సర్వజ్ఞత్వ, సర్వవ్యాపక, సర్వసమర్థులైన సద్గురువుగా సందేశం, ఆత్మ పరివర్తన ద్వారా సరిచేసేవారు. అందుకు కొన్ని ఉదాహరణలు:

**లెటర్ల ద్వారా విద్యార్థి లక్షణాలు గూర్చి, బ్రహ్మచర్యం గూర్చి వ్రాస్తుండటం, భగవంతుడు ఇచ్చిన పనిని శక్తినంతా వినియోగించి చేయటం ముఖ్యంగా నాకు ఎంతగానో చదువుపై మిగిలిన సమయంలో భగవంతునిపై మనస్సు నిలిచేది.** శ్రీ సార్ లెటర్లు మంత్రాలుగా పనిచేసేవి.

**సార్ సర్వజ్ఞత్వం, దివ్య సందేశాలు: లెటర్స్ కావు అవి సహజ మంత్రాలు**


2000లో ఆసనాలు వేయటం కూడా శారీరక, మానసిక ఆరోగ్యాలకు అవసరం అని వ్రాసారు. ఇవి నాచే శ్రీ సార్ పాటింప చేసిన విధం చిత్రంగా ఉంది. ఒకసారి గొలగమూడికి వెళ్ళినప్పుడు మా అన్నయ్యకు ఆరోగ్యరీత్యా వాటిని నేర్పుతూ నాకూ వాటిని వేసి చూపించారు. వివరంగా ఒక అనుభవజ్ఞుడు వేసి చూపించే అవకాసం కల్పించి నేర్పించారు. ఇవి పాటించటంలో అవకతవకలను కూడా సార్ సరిదిద్దేవారు. ఒకసారి ఎగ్జామ్స్ అని ఆసనాలు మానేద్దమనుకున్న తరుణంలో నా ప్రమేయం లేకుండా "శివా! ఆసనాలు సాధనలో, చదువులో కూడా భాగమే. అవి మానవద్దు" అని లెటర్ వచ్చింది. (రెండవ లెటర్ గా దీనిని జత పరచడమైనది.)

అలానే శ్రీ సార్ ఆహారనియమం గూర్చి కూడా గొలగమూడి వెళ్ళినప్పుడు శ్రీ రామకృష్ణ పరమహంసకు గిన్నె తాకినంతనే వండిన వారి సంస్కారాలు ఇబ్బంది కలిగించినట్లు చెప్పి చూచిన వారి సంస్కారాల నుండి బయటపడాలంటే "నీవే వండుకు తినాలని" చెప్పారు. అలా నేను వండుకోవటం మొదలుపెట్టిన తర్వాత ఎప్పుడైనా మెస్ లో తిన్నప్పుడో, బయటకు వెళ్లి తిన్నప్పుడో, నా ఆలోచనల్లోనూ, నా శారీరక, మానసిక చురుకుదనంలోనూ బాహ్య పరిస్థితులలో కూడా తేడా వచ్చేది. అంటే మాంద్యంగా ఉండటం, అప్పటివరకు రాని, అక్కరలేని ఆలోచనలు రావటం ఎవరో సంబంధం లేని వాళ్ళు పనులు, అనవసర కాలక్షేపాలు మొ||వి. ఇవి శ్రీ సార్ కు విన్నవిస్తే సార్ 2001లో వివరంగా సార్ తనకు శ్రీ సుధీంద్రబాబుగారు ఇచ్చిన సందేశాన్ని, స్వామి ఇచ్చిన ఆహార నియమాన్ని, దాన్ని ఎన్ని కష్టాలు ఓర్చి పాటించే విధానాన్ని, దాని విలువను ఎంతో వివరంగా వ్రాసారు. మరియు నేను స్వయంగా వండుకు తినే ఆహార నియమం ఇతరుల కామెంట్స్ లను లెక్క చేయక పాటిస్తే భగవంతుడు మనకిచ్చిన అనుభవాన్ని స్థితిని నిలుపుకోగలమని వ్రాశారు.

వాచా చెప్పటమే కాక లెటర్ ద్వారా నా ఆచరణలోని నిర్లక్ష్యాన్ని కానీ, చపలతను, బలహీనతను కానీ దివ్యంగా సరిచేసేవారు. ఒకసారి ఒక ఫంక్షన్లో అందరూ వండినవి తిని వేరే సందర్భంలో తినాలనుకుంటే శ్రీ సార్ నుండి అనూహ్యంగా ఫోన్ వచ్చింది. మొదటి ప్రశ్న: ఎక్కడ ఉన్నావు? అన్నం ఏమి చేస్తున్నా వనే? ఇలా సార్ సర్వజ్ఞత్వంతో హెచ్చరించి ఆ సర్వ సమర్థుడు



శ్రీ షిర్డీ సాయిబాబా



ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య సార్



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

---

నా జీవితానికి, లక్ష్య శుద్ధికి తగ్గ నియమ పాలన చేయిస్తూ "పోవాలన్నా పోనివ్వకుండా రక్షిస్తానన్న" తన మాటను నిలుపుకుంటున్నారు.

## మనో భావాలకు సార్ లెటర్స్ తో సమాధానాలు:

అలాగే శ్రీ సార్ లెటర్లు నాకు వచ్చిన ఎంతో స్వల్ప మనోభావాలకు కూడా సమాధానాలుగా నిలిచేవి. ఒకసారి భగవంతుడు, మహనీయులు స్వప్న సందేశం ఇంకెన్నో అనుభవాలు ఇస్తున్న భౌతిక దర్శనం ప్రసాదించ లేదనుకుంటే మరురోజు శ్రీ సార్ లెటర్లో "మహనీయుల స్వప్న దర్శనం భౌతిక దర్శనంతో సమానం. వేరుకాదు" అని వ్రాసారు. (ఇచ్చటి రెండో లెటర్ లో ఈ విషయం కుడా గుర్తించగలరు). శ్రీ సార్ ఎంతో casualగా మాములుగా ఇచ్చిన సలహాలే ఎంతో భవిష్యత్తును సూచించే సందేశాలుగా, హెచ్చరికలు, సూచనలుగా ఉండేవి. ఒకసారి కుంగ్-ఫూ నేర్చుకుంటే బాల్యం నుండి ఉన్న కృత్రిమ బిగింపులు తొలగుతాయని మాస్టర్ వ్రాసినది గురించి సార్ ను అడిగితే "కుంగ్-ఫూ నేర్చుకుంటే నేర్చుకున్నావు కానీ, నలుగురులోకి వెళితే భ్రష్టుడవవుతావు" అని హెచ్చరించారు. తరువాత ఆసనాలు దానికి ప్రత్యామ్నాయంగా సూచించారు. ఒకసారి సెలవులకు ముందు గొలగమూడి దర్శించి సార్ కు వెళ్లి వస్తానని చెబుతుండగా చేతులు పట్టుకొని మరీ "నలుగుర్లోకి వెళ్ళకు స్వామి" అని హెచ్చరించారు. చుట్టాలే కదా అని సెలవులకు ఏదో ఫంక్షన్ కు వెళ్లి వారం పది రోజులు అక్కడ గడిపితే అనారోగ్యం పాలై కొన్నాళ్ళు బెడ్-రిడ్డెన్ అవ్వాల్సి వచ్చింది. అ తరుణంలో నా ప్రమేయం, ప్రస్తావన ఏమీ లేకనే శ్రీ సార్ "ఏమి బెంబేలు పడవద్దు. కొండంతను గోరంతలో అనుభవింప చేసి రక్షిస్తారు" అని లెటర్లో స్పెషల్ నోట్ క్రింద వ్రాసారు. సార్ లాంటి సద్గురుని ద్వారా వచ్చే సూచనలు ఎంతటి మహత్తరమైన వో కొంతైన అర్థమైంది. (ఇది మూడో లెటర్ లో చూడవచ్చు.)

అలానే మరోసారి శ్రీ సార్ ను దర్శించుకున్నప్పుడు సార్ తమకు వరసగా వచ్చిన కొన్ని శారీరక ఇబ్బందులు చెప్పి కాళ్ళ పడతానంటే పట్టించుకున్నారు. అప్పట్లో సార్ ఎవరినీ అలా తాకనిచ్చేవారు కాదు. తరువాత నిజానికి అ ఇబ్బందులు అదే క్రమంలో నాకే వచ్చి సులభంగా తొలగింపబడ్డాయి. మనకు వచ్చే ఇబ్బందులు అనుభవాలు తన పరంగా చెప్పుకొని భరించటం, కొండంతను గోరంతగా తప్పించటం శ్రీ సార్ ఎన్నో విషయాల్లోనూ చేయటం మరికొందరికి కూడా అనుభవం.

అలానే శ్రీ సార్ భరద్వాజ మాస్టారి వద్ద సత్సంగం వినటం కన్నా సేవ ఎక్కువ చేసేవారని చెప్పినవి సత్సంగంలో విని ఒకసారి సార్ వద్దకు వెళుతూనే శ్రీ సార్ ఏదైనా నెల్లూరు వెళ్ళే పని చెపితే సేవగా చేయవచ్చు, సార్ నెల్లూరు కు వెళ్లరు గదా! అని అనుకుని గొలగమూడిలో దిగి కాళ్ళు కడుక్కుంటుంటే సార్ వెనుక నుండి నుంచుని చూస్తూ కనపడి "ఏం శివా! నెల్లూరు వెళతావా?" అని అన్నారు. నేను సార్ సర్వజ్ఞత్వం గుర్తించి నవ్వితే సార్ "నువ్వు భలే ఇంజనీర్ వయ్యా!" అని పని చెప్పారు.

శ్రీ సార్ ఒకసారి టేప్ రికార్డర్ ఆన్ చేసావా అని అడిగి "**నలుగురులోకి వెళితే చిత్తం పెద్దదయి ఏకాగ్రత పోయి చెప్పుడు మాటలు విని శ్రీ స్వామి సేవకు, ఇచ్చిన పనికి చదువుకు అన్-ఫిట్ అవుతామని చెప్పి శ్రీ స్వామిని ఎలా సేవించుకోవాలో కూడా సూచనగా**" చెప్పారు. అప్పుడే నేను ఒక ఫంక్షన్ కు వెళ్ళాలా వద్దా అని ఆలోచిస్తుండగా ఈ సందేశం చెప్పి గుర్తింప జేయడంతో విరమించుకొన్నాను. (ఈ speech ను ఈ సంచికలో జతపరచడ మైనది.)


## సార్ శిక్షణ, ఆశీస్సుల ఫలితం :

శ్రీ సార్ ఇచ్చిన ఈ శిక్షణను అనుగ్రహము ఆశీస్సుల వల్ల మాత్రమే నాకు ఎంతో చిన్న కాలేజీ లో చదివిన IISc లాంటి కాలేజిలోM.S. సీట్ రావటం, అచ్చట కూడా ఇది స్వామి శ్రీ సార్ ఏర్పరచిన నియమపాలన అనుగ్రహమేనని తెలపటం, చక్కగా ఎన్నో విధాల అనుభవాలిస్తూ నడపటం చేసారు. IISc లో కూడా చాలా చిత్రంగా ఆహార నియమం పాటింపజేశారు. హాస్టల్ లో వండుకో కూడదనే రూల్ ఉంది. శ్రీ సార్ సూచన అనుసరించి ఇన్స్టిట్యూట్ హెడ్ కు విన్నవిస్తే అయన వ్యతిరేకించకుండటం, అచ్చట సత్సంగం ప్రసాదించటం, అలాగే శ్రీ స్వామిపై Ph.D. కి కూడా ఆధారపడేటట్లు చేయటం అన్నీ భగవంతుని కృపే. ఒకసారి Ph.D. ఆలోచనకు ముందు M.S. అయ్యాక నెల్లూరులో లెక్చరర్ జాబు చేస్తానంటే సార్ "స్వామి Ph.D. చేయించ దలచుకుంటే నీవేమి చేయిస్తావనటం".

అలాగే Ph.D. అయ్యాక పోస్ట్ డాక్ కు అప్లై చేస్తుంటే ఏమీ ఇంకా రాకున్నప్పుడే మా అన్నయ్యతో వరల్డ్ టాప్ యూనివర్సిటీలో వస్తుందని చెప్పి హార్వర్డ్ యూనివర్సిటీ లో ఇప్పించటం. శ్రీ సార్ సూచించిన విధంగా విద్య ద్వారా నిష్కామ కర్మ, విశ్వ గురు సేవ చేసుకొనుటకు శ్రీ సార్ ఏర్పరచిన అద్భుత, అనూహ్య వసతులు, సానుకూలాలు. Ph.D. చేసే సందేశం, సీట్ రావటం, చదువులలో శ్రీ సార్ నడిపిన విధం "నమ్మితే సొమ్ము- నమ్మకుంటే దుమ్ము" అనే శ్రీ వెంకయ్య స్వామి చిన్న పుస్తకం లో వివరంగా చూడవచ్చు. శ్రీ సార్ పెట్టిన బోధ, అనుభవ, సానుకూల, పరిస్థితుల భిక్షను సద్వినియోగం చేసుకునేలా సార్ కోరిన విధంగా విద్య ద్వారా నిష్కామ కర్మను, సంపూర్ణ శరణాగతిని సాధించగలిగేలా నడిపించమని ప్రార్థిస్తున్నాను. -----ఇట్లు గొర్తి సాయి శివ



శ్రీ షిర్డీ సాయిబాబా



ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య సార్



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

## విద్య ద్వారా సేవ, విశ్వ గురు సేవ – నిష్కామకర్మ :

సాయి శివ చేత సార్ చేయించిన అద్వితీయమైన ప్రజా శ్రేయస్సు కు ఉపయోగపడే పనుల్లో కొన్ని ఇక్కడ పొందుపరచాము

- Ph.D. చేసేటప్పుడు శివకి వచ్చిన ఐడియాస్ తో శివ మరో ముగ్గురి Ph.D. లు జరగటం
- Ph.D. లో చేరిన తర్వాత తన ముందర సీనియర్ 20 పేపర్స్ వ్రాసాడు సార్ అని చెబితే “వెంకయ్యస్వామి ఏమన్నా తక్కువ వాడా? నీ చేత అంతకంటే ఎక్కువ పేపర్స్ వ్రాయిస్తారని” చెప్పారు. అలానే దాదాపు 40 పైన (New-findings ను) పేపర్స్ వ్రాయటం జరిగింది.
- హార్వర్డ్ యూనివర్సిటీ లో పోస్ట్ డాక్ చేస్తున్నప్పుడు హ్యూమన్ బ్లడ్ సెల్స్ డైమెన్షన్స్ కనుక్కునే పరిశోధన
- ఒక చిన్న డ్రాప్ ఆఫ్ బ్లడ్ తో రక్త పరీక్ష చేయవచ్చునని, మలేరియాను గుర్తించే ఆటోమేటెడ్ విధానం ద్వారా శివని విశ్వ గురు సేవకు ఉన్ముఖం గావించటం.
- హార్వర్డ్ నుండి ఇండియా IISc లో ఉద్యోగం ప్రయత్నం చేస్తున్నాను అంటే సార్ “నీ సేవలు ఇండియా కి కావాలి” అని చెప్పారు
    - రక్త పరీక్ష చేసుకోవటానికి ఎన్నో కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సిన గ్రామ ప్రజలకు, వారు తమ ఇంటిలోనే ఉండి పరీక్ష చేసుకునే ఒక మొబైల్ ఫోన్ అంతటి పరికరాన్ని డిజైన్ చేయటం.
    - దాన్ని ప్రతి ఒక్కరికీ అందేవరకు చేర్చాలని దానికి శ్రమ అయినా అవసరమని IISc అనుబంధంగా ఒక కంపెనీ పెట్టించారు. దానికి కావలసిన ఆర్థిక, మానవ వనరులను కల్పించటం.

......సాయి శివకి శ్రీ సుబ్బరామయ్య సార్ వ్రాసిన మొదటి లెటర్ (జీవితాన్ని మలిచిన సందేశం) .........

గొలగమూడి


Dear Sai Siva

శ్రీ అనంతా చార్యులుగారు ఎట్లా నిష్కామకర్మ చేశారో నేను చూడలేదు. కానీ ఒక్క విషయం సత్యం, వారు తన పేషంట్లను ఇంత ఫీజ్‌నే వైద్యం చేస్తానని నేటి వైద్యులలాగ చెప్పేవారు కాదు. హుండీ పెడుతారు. వారి వారికి భగవంతుడు బుద్ధిపుట్టించినది వేసిపోతారు. ఒక్కరూపాయి మందు తీసుకున్న వారు వందరూపాయలు వేయవచ్చు, వందరూపాయలు ఖరీదు గల మందు తీసుకున్న వారు ఒక్క రూపాయ వేయవచ్చు. అసలు తనకు తన పిల్లలను పోషించేదాత ఆ భగవంతుడు, గనుక ఆ భగవంతుడు తనచేత చేయించుకున్న వైద్యాన్ని క్షుణ్ణంగా చేయడమే తన కర్తవ్యంగా భావించి చేశారు. ఆ రోజులలో సవరు బంగారు 50 రూ అలాంటి సమయంలో రోజుకు 300 రూ హుండీలో వచ్చాయంటే 6 సవర్ల బంగారం. అది ఈ నాటి ధరను బట్టి 18,000 రూపాయలన్నమాట రోజు రాబడి.

ఇదంతా దాచుకోలేదు. సాయివలె ఖర్చు చేసేవారు. తేనె, నెయ్యి, పాలు, పండ్లు, ఎండు ద్రాక్ష లాంటివి ఇంటి నిండా వచ్చేవట. అన్నీ పంచేసేవారట. తనకు తన బిడ్డలకని దాచు కోకుండా అన్ని విషయాలకు భగవంతుని మీద ఆధారపడి జీవించారు అని మాష్టారు చెపితే మాకు తెలిసింది. ఈ విషయాన్ని శ్రీ కృష్ణమాచార్యుల శిష్యులు వ్రాసిన ఒక గ్రంథంలో చదివాను. అలా నిష్కామ కర్మను త్రికరణ శుద్ధిగా ఆచరించబట్టే శ్రీ సాయినాథుడు వారికి 15 రోజులు పాటు భౌతిక దర్శనం ప్రసాదించారు.

"వాళ్ళుండే దాన్ని బట్టిగదయ్యా మనముండేది" అక్షరాల పరమ సత్యం. ప్రతి ఒక్కరికి అన్ని కాలాలయందూ వర్తిస్తుంది. మనం ఫ్రెండ్స్ అనే భావంతో మనలను బురదలోకి దింపేవారితో స్నేహం చేయడం చాలా అవివేకము. మంచి సహవాస మయితే పది రూపాయలిచ్చి కొనుక్కో. చెడు సహవాసమయితే పదిరూపాయలిచ్చినట్లు వదిలించుకోమని ఊరక చెప్పారా. విమర్శలు తగవని సాయి చెప్పినా మనం లెక్కచేయకుండా వింటుంటే ఆ మలినం మనకు చుట్టుకోకుండా పోతుందా? కనుక చాలా జాగ్రత్తగా ఉండాలి. అసలు లోకం ఎట్లాపోతే మనకేమి. మనం లోకం ఉద్ధరించగలమా? మన కర్తవ్యం మనం చేసుకుపోతే చాలు. వాదాలు, వంతులకు దూరంగా ఉండడం నేర్చుకోవాలి. ఒకటి రెండు మాటలే చెప్పాలి కానీ మన వాదాలు వంతులతో ఏమీ తెల్లవారదు.

"మైసూరు మహారాజు కనిపిస్తే ......................" నిజమే కదా! వారు పరమదయామయులే. ఆ దయను మనం అందుకొని నిలుపుకునే స్థితిలో ఉండవద్దు. కరెంటు ఉంది. దాని నుండి వెలుగు పొందాలంటే వైరింగు, స్విచ్ బల్బు అన్నీ సరిగా ఉండవద్దా, అంతే. సాయి దయామయుడే - అందరినీ ఉపాసనీ బాబాలాగ తీసుకువచ్చి ఎనిమిది రోజులు నడిచినా ఎనిమిది కిలోమీటర్లు నడవలేనట్లు చేశారా! ఆధ్యాత్మికత అనేది ఇరుపక్షముల పొందికతో రావలసిందేకానీ ఏక పక్షం కాదు. మనకు పుణ్యం సున్న అయినప్పుడు వారెంత ఇచ్చినా నిలుపు కోలేము. మాంసం పొందిన బ్రాహ్మణుడు దాన్ని నీటిలో పారేసినట్లు. మహాత్ముల




శ్రీ షిర్డీ సాయిబాబా | ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్ | శ్రీ సుబ్బరామయ్య సార్ | శ్రీ వెంకయ్యస్వామి | శ్రీ దర్గాస్వామి

దర్శనానికి పోయిన వారందరికీ ఒకే ఫలితమొస్తుందా? కొందరికి ఆ మహనీయుని చూడగానే సంతతధారగా కన్నీరు కట్టలు తెంచుకుంటాయి. కొందరికి రోమాంచితము, కొందరికి ఇంకా కాస్త స్వీటు పెట్టకుండా ఉంచుకున్నారే అని మరికొందరు ఈ సిగరెట్టు లాగే స్వామి దగ్గరకా మనం రావడం అని అనిపించడం, లేదా? కరెంటు అక్కడ ఉంటే దానిని తీసుకునే శక్తి ప్రకాశించే శక్తి బల్బుకు ఉండాలి. ఒకటి 80 volts మరొకటి 120 volts కనుకనే భగవద్గీత అంతా మన ప్రయత్నానికే ప్రాధాన్యం ఇచ్చింది. అలాగే యోగవాశిష్ఠం. భగవంతుడు మనకు చదువుకునే ప్రాప్తమిచ్చి చదువుకోమంటే భగవంతుడు ఇచ్చిన ఆ పని మాని నిరంతరం భజన చేస్తానంటే ఆయన ఏమి చేస్తాడు. ఆయన సంకల్పాన్ని నెరవేర్చాలి. అదిమన ముఖ్య కర్తవ్యం. అది పోతే అన్నీ పోయినట్లే. మహనీయులు మన అర్హతతో సంబంధం లేకుండానే అనుగ్రహిస్తారు. కానీ మనం మన అర్హత ఉన్నవరకే దానిని దక్కించుకుంటాము.

"ఇంద్రియాణాంహి చరతాం యన్మనో ను విధీయతే తదస్య హరిత ప్రజ్ఞాం వాయుర్నావ మివాంభసీ"

గాలిచేత పడవ యొక్క వేగం తగ్గిపోయినట్లు ఇంద్రియములలో చలించు మనసు యొక్క ప్రజ్ఞ హరించబడును అన్నారు.

ఆకలికి అన్నం కాని చిరుతిండి కాదు. చిరుతిండి జిహ్వాచాపల్యం వలన తింటాము. అది ఎంతమేరకు పోతే అంత లక్ష్యశుద్ధి కుదురుతుంది. మనలో జరిగే ప్రతి భావస్పందనకూ కొంత శక్తి ఖర్చవుతుంది. చిరుతిండ్లవారికి శక్తంతా దానికే స్రవతుంది. ఇక లక్ష్యం కొరకు చేసేదేముంది. నిజంగా లక్ష్యశుద్ధి గలవారికి చిరుతిండ్ల విషయం గుర్తేరాదు.

మానవులకు (1) బ్రహ్మచర్యాశ్రమము (2) గృహస్థాశ్రము (3) సన్యాశ్రమము (4) వానప్రస్థాశ్రమము (5) ఆశ్రమ ధర్మాలు లేని అతి ఆశ్రయము అని ఉన్నాయి.

భగవంతుడు మనలను ఏ ఆశ్రమంలో ఉంచితే ఆ ఆశ్రమ ధర్మాలు పాటించాలి.

బ్రహ్మచారులు - ఆంజనేయస్వామి వారిని ఆదర్శంగా తీసుకుని అష్టవిధ బ్రహ్మచర్యం వహించాలి. అంతేగాని గృహస్థ ధర్మాలు, వానప్రస్థ ధర్మాలు పాటించరాదు. భగవంతుడు మన నుండి కోరిన విద్యాప్రావీణ్యం గడించి భగవంతుని ఆవిద్యతో ఆరాధించాలి. అనంతాచార్యులవలె అందరిలోని పరమాత్మను వారివలె ఆరాధించాలంటే ముందు విద్యా ప్రావీణ్యం సంపాదించాలి. అన్యచింతలు లేకుండా విద్యాభ్యాసలో ఉంటే అన్నీ అవే వస్తాయి. గృహస్థు గృహస్థుగా ఉండాలి.

భగవంతుడు నిర్దేశించిన పని ఆయనకు తృప్తికరంగా నిర్వహించాలి. పారాయణ, పూజలు చేస్తే మనం ముందుకు పోతామని కఠినంగా శరీరాన్ని కష్టపెట్టరాదు. (ఆంధ్రయోగులు అను గ్రంధంలో మాణిక్య ప్రభుశిష్యురాలు, దిగంబరయోగిని చెపుతారు).

దీన్ని మాస్టరుగారు ఆచరించి చూపారు. తాను టిఫిన్ తినకుంటే అమ్మగారు తినరని నిత్యం ఇడ్లీ తినేవారు. మాస్టరుగారి ఉచ్ఛిష్టమని అమ్మగారు నిత్యం రెండు ఇడ్లీలు స్వీకరించేవారు.

అంతేకానీ సాయిని మెప్పించాలని నిరాహారి కాలేదు. మనం కఠిన నియమాలు పెట్టుకొని శరీరం శుష్కింప చేసుకుంటే సాయి మెచ్చుకుంటారా? అతిగా తినవద్దన్నారు కాని నిరాహారులు కమ్మనలేదు. గృహస్థుగా తన విధి నిర్వహించాలి. అదీ సాయి మెచ్చుకునేటంతగా చేయాలి. గృహస్థు - సన్యాసి ధర్మాలు పాటిస్తానంటే సరిపోతుందా?

ఇంట్లో అందరినీ భగవంతుని రూపాలుగా చూస్తాను, సేవిస్తాను అని నిత్యం ప్రమాణం చేయడమే త్వమేవ మాతాచ పితాత్వమే అన్న ఆరతి పాటలోని అర్థం. అలా చేయాలి సేవించాలి గాని పాట మాత్రం పాడి గృహనిర్వహణలో లోపం చేస్తానంటే సాయి ఏనాడైనా ప్రశ్నించరా? ఎదురుగా వచ్చి ప్రశ్నించకున్నాగాని ఆ లెక్క అలాగే ఉంటుంది బాకీ పడి.


నీవు చక్కగా చదువుకుని తల్లిదండ్రులను సుఖపెట్టాలి. తల్లిదండ్రుల రూపాలలో సాయి ఉన్నారని నిరంతరం గుర్తుపెట్టు కోవాలి. నిత్యం పూజ, పారాయణ వీలైనంతవరకు చెయ్యి. నీవు చక్కగా చదవడం సాయికి చేసే పూజ అవుతుంది. అదే నిజమైన పూజ. అలా ఆర్జించిన విద్యద్వారా అనంతాచార్యులు చేసినట్లు నిష్కామకర్మ చెయ్యి.

ప్రతి విషయం మాస్టారు చక్కగా బోధిస్తారు. ఆయన వాణి వినిచూడు.

శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా కలుగువలెనని ప్రార్థిస్తూ

మీ
పెసల సుబ్బరామయ్య


శ్రీ షిర్డీ సాయిబాబా


ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య సార్


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

....................................సాయి శివకి సార్ లెటర్ 2 ((i) సర్వజ్ఞత్వం, (ii) దివ్య సందేశం) ..........................................

OM

గొలగమూడి.

10-11-2002

Dear Siva!

నీ లెటరు చేరింది. సిద్ధ పురుషులు స్వప్నంలో కనిపించినా సరే అది భౌతిక దర్శనంతో సమానమని చెప్పేవారు మాస్టరుగారు.

అమ్మ, అన్న క్షేమంగా ఉన్నారు. అన్న ఆరోగ్యం 80% మెరుగైంది. శ్రీస్వామి వారి ఆజ్ఞ మేరకు Ph.Dకి ప్రయత్నిస్తున్నాడు. 4,5రోజులలో బెంగుళూరు పోతారు. Ph.Dకి వాళ్ళ ప్రొఫెసర్ రమ్మన్నారట. నీకు B.Tech. ఈ సంవత్సరం అయిపోతుందా?

నీవు ఆసనాలు నిత్యం వేస్తున్నావని తలుస్తాను. ఆసనాలు వేయడం సాధనలో, చదువులో ఒక భాగంగా తప్పక తలవాలి. ఆసనాలు వేయకుంటే మన సాధన, చదువు రెండూ కూడా పరిపూర్ణం కావు. శ్రీస్వామివారి ఆశీస్సులు సదా నీ కుండాలని ప్రార్థిస్తూ.

మీ

పె. సుబ్బరామయ్య.

....................................సాయి శివకి సార్ లెటర్ 3 (సూచన ఉల్లంఘన: కోడంత ను గోరంత) ..........................................

OM

గొలగమూడి.

20-6-2001

చిరంజీవి G. సాయిసివ గారికి శ్రీస్వామివారి ఆశీస్సులు సదా ఉండాలని ప్రార్థిస్తూ పె.సుబ్బరామయ్య వ్రాయడం.

మనసు స్థిమితంగా పూర్వంవలె లేదని వ్రాశావు. Sunday Holiday కదా ఆ రోజు ఒక్కరోజు ద్రవాహారం మాత్రమే తీసుకొని ఉపవాసముండు. పండ్లరసం, పాలుతీసుకో. మూడుపేళలా solid food తినవద్దు. అలా (వారానికి) ఒకే ఒక్కరోజు చేస్తూ సాయిని ప్రార్థించు. "తెలియక ఏదైనా పొరపాటు చేసి ఉండవచ్చు. నా ఈ ప్రాయశ్చిత్తమునకు కరుణ చూపి నాకు పూర్వపు స్థిమితమైన మనస్సును ప్రసాదించు ప్రభూ! తమరు నాకు అనుగ్రహించిన పనిని క్షుణ్ణంగా చేసే బుద్ధి కుశలత ప్రసాదించు తండ్రీ" . సాయి పరమ దయానిధి. నీ ప్రార్థనకు తప్పక స్పందించి దయ చూపుతాడు.

శ్రీ సాయికృప కలుగావలెనని ప్రార్థిస్తూ..

మీ


పెసలసుబ్బరామయ్య

20-6-2001

**ఏమీ బెంబేలు పడవద్దు. అంతా సాయి దయ. అంతా మన మంచికే చేస్తారు. కొండంతను గోరంతతో తొలగిస్తారు. ఆ విశ్వాసమే మనలను కాపాడుతుంది.**



శ్రీ షిర్డీ సాయిబాబా



ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య సార్



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

## సాధన: మనకు శ్రీ సార్ ఆచరించి చూపిన, బోధించిన, మనం చేయ వలసిన విశ్వ గురు సేవ ఏమిటి ?


### సార్ ఆచరణ నుండి బోధించినది ఏమిటి ? :

శ్రీ సార్ జీవిత విధానం ద్వారా బోధించిన ముఖ్య సందేశం "పరోపకారార్ధ మిదం శరీరం" అని. శ్రీ సార్ ఈ విధంగా పరోపకారార్ధం జీవించుటకు తనను తాను ఎలా శిక్షణ ఇచ్చుకున్నారో దానిని శ్రీ గురు సేవగా, విశ్వ గురు సేవగా ఎలా సలిపారో ఒకసారి గుర్తు తెచ్చుకుందాము. శ్రీ రామ కృష్ణ పరమ హంస చెప్పినట్లు ఆత్మ ఉన్నతిని సాధిస్తే తప్ప పరోపకారానికి మనం నిజంగా ఉపయోగ పడలేము, అన్నది శ్రీ సార్ జీవితంలో మొదట కనపడుతుంది. శ్రీ మాస్టారి మాట వ్రాస్తూ "ఇతరులగూర్చి ఇది చేస్తున్నాను అంటే నీ పతనం ఆరంభం అయినదనిగుర్తు" అని, అదే విధంగా "స్వార్ధానికి మాత్రమే జీవించ వద్దని తన అనుభూతికి స్వార్ధానికి చేసే ప్రార్ధనల కంటే విశ్వగురు సేవగా చేయటం ఉన్నతమని" రామకృష్ణ పరమ హంస హెచ్చరించినట్లు, అలాగే "ఆధ్యాత్మికతలో స్వార్ధం లౌకిక స్వార్ధం కంటే నీచమైనది" అన్న మాస్టరి మాటకు ప్రతిబింబంగా వీటన్నిటినీ సమన్వయము గా శ్రీ సార్ జీవిత విధానం ఆచరణ, మార్గదర్శకత్వము కనిపిస్తాయి.

- శ్రీ మాస్టారిని ఆశ్రయించాక వారి సాంగత్యం కోసం ఎన్నో కష్టాలకు, వ్యయప్రయాసలకు ఓర్చి తరచూ వెళ్ళడం వారి ఆధ్యాత్మిక తృష్ణను సూచిస్తే, అచ్చట శ్రీ మాస్టారి సేవను హృదయ పూర్వకంగా ఎన్నో రీతుల చేయటం, క్యూరింగ్ పని, శ్రీ సార్ అందరికీ అన్నం వండి పెట్టడం, మందిర నిర్మాణ సేవలు మొ|| శ్రీ సార్ కృషి వాచిక స్థాయిని దాటి కార్య రూపంలో వ్యక్తమవటం గుర్తింప చేస్తాయి. ఈ విధంగా ఆచరిస్తూనే శ్రీ మాస్టారు జీవిత విధానాన్ని, వారి ప్రతి వాక్కు వెనుక వున్న సందేశాన్ని ఎంతో శ్రద్ధగా ఆకళింపు చేసుకుని భద్రపరచుకుని మన అందరికి అందించడం శ్రీ సార్ పొందిన ఆధాత్మిక పరిణితిని, మనందరికీ శ్రీ మాస్టారు వంటి సద్గురుని తత్వాన్ని, అనుసరణీయ మార్గాన్ని పామర, వ్యావహారిక భాషలో అందిస్తాయి. వాటిని పుస్తక రూపంలో వరకు తీసుకు రావటం లో శ్రీ సార్ చేసిన కృషి, మనందరిలోని విశ్వగురుని సేవకై సార్ తపన అనూహ్యము.
- అలాగే శ్రీ సార్ వెంకయ్య స్వామి వారిని ఆశ్రయించాక ఆరోగ్యం అనే మిష మీద సూచించిన "నీ అన్నం నీవే తినటం" అనే నియమం వద్ద నుండి, "ఉప్పు, పులుపు, కారం, నూనె లేకుండా తినలేవా" అన్న శ్రీ సాయి ఆజ్ఞ, "గొలగమూడిని దాటితే గాడిదతో సమానం" అన్న ఆజ్ఞ వరకు శ్రీ సార్ ఎంతటి పూనికతో, ఎట్టి కష్టాలకు చలించక, ఏ ప్రలోభాలకు లొంగక ఆచరించి వారిని వారు శ్రీ స్వామి సేవకు విశ్వరూపంలోని గురు సేవకు ఎలా అంకితం చేసుకున్నారో. శ్రీ సద్గురు దర్గాస్వామి వారన్న "పరోపకారార్ధ మిదం శరీరం" కు శ్రీ సుబ్బరామయ్య సార్ లివింగ్ exmple అన్నమాట, సూచనలలో ఇవి వ్యక్తమవుతాయి.
- శ్రీ సార్ శారీరక సేవ, కాలం, మనస్సు ఇవ్వటం నుండి పూజ సత్సంగం మొదలుగా గల మానసిక సేవతో సహా ఈ కాలంలో శ్రీ మాస్టారు స్వామి, స్వామి భక్తుల వద్ద నుండి నేర్చుకున్న, గ్రహించిన ఎన్నో విలువయిన రహస్యాలను మనకు పుస్తక రూపాలలోనూ, వాచా ఆచరణ ద్వారానూ అందించడం ద్వారానూ శ్రీ సార్ మనకు శ్రీ మాష్టారి మార్గంలో శ్రీ సార్ సాంగత్యంలో మన జీవితలను ఎలా ధన్యం చేసుకువాలో హెచ్చరిస్తున్నారు. శ్రీ సార్ సల్పిన విశ్వ గురు సేవను, మానవ సేవను మన పరిమిత బుద్ధితో అవగతం చేసుకోలేకున్నా ఈ క్రింద కొన్నింటిని గుర్తించవచ్చు.

1. పుస్తక రచన : మాష్టారికి శ్రీ షిర్డీ సాయిబాబా చెప్పిన "Pen is a mighty investment" అనే సందేశాన్ని తగు విధంగా అవగతం చేసుకుని అనుభవ పూర్వకంగా ఆచరించి సాధించారు. శ్రీ వెంకయ్య స్వామి పుస్తకం అవధూత లీల రచనలో కాని, స్వామి సమాధి అనంతరం ప్రచురించిన ఎన్నో చిన్న పుస్తకాలలో కాని మాష్టారి బోధలు లీల ప్రచురణలో కాని, వార్తాలాపం ప్రచురణ, ఎందరో మహాత్ముల జీవిత చరిత్రలు బోధలు, స్వామి సన్నిధి మొ|| దాదాపు 50 గ్రంధాలు అందించిన వైనం లో మనం చూడవచ్చు.
    a. శ్రీ అవధూత లీల రచనకు శ్రీ మాస్టర్ గైడెన్స్ కోసం దాదాపు 3 నెలల పాటు తన విద్యుక్త ధర్మాలతో పాటు ప్రతిరోజూ నెల్లూరు నుండి ఒంగోలు సాయంత్రం వెళ్లి సుమారు అర్ధరాత్రికి మరలా నెల్లూరు వచ్చి అక్కడ నుండి సైకిల్ మీద


శ్రీ షిర్డీ సాయిబాబా


ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య సార్


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

గొలగమూడి వచ్చి శ్రీ వెంకయ్యస్వామికి ఇచ్చిన మాట నిద్ర చేసేవారు. మరలా ఉదయం 4 గంటలకు స్వామి దగ్గర సేవా చేసుకుని సైకిల్ మీద నెల్లూరు వెళ్లి, అక్కడ నుండి కలిచేడు స్కూల్ కి వెళ్లి పనిచేసి, మరలా సాయంత్రం కలిచేడు నుండి నెల్లూరు వచ్చి ట్రెన్ లో నెల్లూరు వెళ్ళేవారు. అలుపు అనేది లేకుండా ఉత్సాహంతో స్వామి సేవ చేసారు.


2. శారీరిక లేదా కాయిక సేవ: సార్ మనలోని రాగ ద్వేషాలను తొలగించుకునే మార్గంలో నిష్కామకర్మ అని గుర్తింప చేసి భక్తుల నివాసానికి, సమాజ శ్రేయస్సుకు అవసరమైన నిర్మాణ కార్యక్రమంలో శారీరిక మానసిక ఆర్థిక స్థాయిలలో పాలుపంచుకోవటమే కాక మనందరికీ సానుకూలత కల్పించటం. ఉదా: సాయి మాస్టర్ నిలయం, శ్రీ బ్రహ్మంగారి మఠం పునరుద్దరణ, అనాధాశ్రమం, సాయి మాస్టర్ విద్యాలయం, భరద్వాజ ధ్యాన మందిరం మొ||. సార్ దాదాపు తన వయస్సులో సగం ఉన్న భక్తుల కంటే కూడా ఉత్సాహంగా, స్ఫూర్తిగా చేసేవారు. మే నెల మధ్యాహ్నం ఎండలకి సేవా చేసే భక్తులు, పని చేసే కూలీలు భయపడి విశ్రమిస్తుంటే సార్ మాత్రం తలకు గుడ్డ కట్టుకుని, కాళ్ళకు చెప్పులేసుకుని ఉత్సాహంతో పనికి వెళ్ళేవారు. నిస్సందేహంగా ఆ విశ్వగురుని సేవించటానికే సార్ ఏమరుపాటు లేకుండా ఉత్సాహంతో పని చేసేవారు. అన్ని పనులు సార్ అనుకున్న ప్రకారం జరిగేవి కావు (ఉదా|| ఒక్కొక్కసారి మేస్త్రీ కూలీలు వచ్చేవారు కాదు, రావాల్సిన ఇసుక, సిమెంట్ వచ్చేవి కావు) కానీ ఏ మాత్రం బాధ కానీ disappointment కానీ ఉండేది కాదు. మరోమార్గం కానీ, పని కానీ ఎంచుకుంటూ ముందుకు సాగేవారు, సాగించేవారు. సార్ ఎవరినీ పని చేయమని అడిగేవారు కాదు. కానీ ఆసక్తి చూపిన, సార్ మాటపై అభిమానం, విశ్వాసం కల వారికి సమయం అంతా సద్వినియోగం అయ్యేలా రకరకాల నిష్కామ కర్మలు కాని, సూచనలు కానీ చేసేవారు. అదే అట్టి భక్తులకు శ్రీ రామ రక్ష అని ఎందరికో అనుభవం. అందరు సార్ సాంగత్యానికి ఉత్సాహంతో, హృదయ పూర్వకంగా పాలు పంచుకోవటంతో సాయంత్రంకి ఎంతో పని కుడా అయ్యుండేది. నిష్కామ కర్మ అంటే ప్రక్కవారికోసం చేసేది కాదు, మనస్సులో ఆరాటం లేకుండా భగవంతుని పనిగా చేయటం, ఆఖరికి మన స్వంత పనులు భగవంతుడు ఇచ్చిన పనిగా, సేవగా చేస్తే నిష్కామ కర్మ అవుతుందని చెప్పేవారు.

3. విద్య ద్వారా సేవ:
   a. విద్యార్థులను సార్ వేతనాలతో చదివించటం (వేణుగోపాల్, శివరత్నం, నగేష్, ఒక మెడిసిన్ విద్యార్థిని మొ||)
   b. శ్రీ వెంకయ్య కుమారుడు నారాయణను పాలిటెక్నిక్ పూర్తి చేయించటం
   c. విద్య ద్వారా విశ్వ గురుసేవ చేయుటకు ఎందరినో సంసిద్ధం చేయటం (గొర్తి శివ, గొర్తి సాయి, గొర్తి రవి etc.). శివను శ్రీ సార్ ఈ విషయంలో ఎలా తీర్చి దిద్దారో అనుభవంలో వివరణ చూడవచ్చు.

4. సూచనలు: ఎంతో సూక్ష్మమైన ధర్మ సందేహాలలో దివ్యమైన ఆచరణీయమైన సలహాలను, చేయూతను ప్రసాదించి ఎలా మార్గం సుగమం చేసారో, ఆధ్యాత్మికతకు, లౌకిక జీవితానికి మధ్య అడ్డు గోడలను బద్దల కొట్టి ఎలా దివ్యానుభావాలిచ్చారో కూడా సాయి శివ, మరెందరో భక్తులను నడిపించిన శైలిలో గుర్తించ వచ్చు.
   a. ఒక భక్తురాలు స్వామికి తన కోరిక తీరితే 108 ప్రదక్షిణలు చేస్తానని మొక్కుకున్నది. తీరిన తర్వాత అనారోగ్యంగా ఉండి ప్రదక్షిణలు చేస్తే చచ్చిపోయేటట్లు ఉంది అని చెపితే దానికి సార్ "చనిపోయినా ఫర్వాలేదు కానీ ప్రదక్షిణలు చేసి చచ్చిపోమ్మా" అని చెప్పారు. అ మాట ప్రభావమా అన్నట్లు ఆమె ఏ ఇబ్బంది లేకుండా ప్రదక్షిణలు చేసి స్వామికి మొక్కు తీర్చింది.
   b. చదువుకునేటప్పుడు చదువు సమయం తగ్గినా సహజంగా కుదిరిన ధ్యాన స్థితిలో నిలవటం గూర్చి సార్ ఇచ్చిన సందేశం పాటించిన శివకు మానవాళికి ఉపయోగపడే ఎన్నో అద్భుత scientific ideas ను కార్య రూపంలో ఎలా పెట్టాలో త్రుటిలో ధ్యాన సమయంలో ప్రేరణ కల్గించినది ఒక మచ్చు తునక. ఈవివరం ఈ శ్రీ సార్ telephonic conversaion లో వినవచ్చు. LINK

5. ఎందరినో ధర్మాచారణలోను, నియమ పాలన లోనూ శ్రీ స్వామి వంటి మహాత్ముల ఆదేశాలను పాటించటం లో అధ్భుత రీతిలో సహకరించటం
   a. సాయి P.hD సమయంలో శ్రద్ధగా చేయించుటకు ఇంచుమించు రోజుకో ఉత్తరం వ్రాసి కొన్ని నెలల పాటు సందేశం ఇవ్వటం
   b. ఎందరికో స్థిరమైన ఉద్యోగం ఏర్పరిచి శ్రద్ధగా నిర్వహణ చేఇంచడం (వేణుగోపాల్, నగేష్, ప్రసాదు, నారాయణ).


శ్రీ షిర్డీ సాయిబాబా


ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య సార్


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

6. సార్ నీ, స్వామిని ఆశ్రయించిన వారిని అధ్భుత రీతిని వాచా మానసికంగా ఆధ్యాత్మిక స్థాయిలలో మార్గ దర్శకత్వం చేయటం శ్రీ సాయి గురించి మాస్టారు వ్రాసినట్లు "దశాబ్దాల పాటు మరుగు లేకుండా" available గా వుండటం.
7. శరీరం మనస్సు, గురు సేవకు ఎలా ఉంచుకోవాలో వాచా భోదించటమే కాక వారే ఉదాహరణగా నిలిచారు
   a. సార్ కి మలబద్ధకం ఉండేది. దాని నిర్మూలన కోసం సార్ ఎన్నో ప్రయత్నాలు చేసారు. త్రిఫల చూర్ణం, తేనెలో వేసిన ఎండిన ఉసిరికాయలను చప్పరించటం, ఎండు ద్రాక్ష, ఎండు ఖర్జూరం మొ||వి తినటం. ఆకు కూర అన్నం కంటే ఎక్కువ తింటే మలబద్ధకం పోయిందని తెలుసుకుని ప్రతిరోజూ ఆకూ కూర దాదాపు 10 సంవత్సరములకు పైన తిన్నారు. శరీరం చక్కటి condition లో (కత్తి) లాగా పెట్టుకోవటం చాలా అవసరమని సాధన, గురు సేవ చేసే ఉపకరణ అయిన శరీరం సరిగా వుంచే నిగ్రహం, శ్రద్ధ లేకుండా గురు కృప అంటే ఎలా లభ్యం అవుతుంది అనేవారు.

వీటినన్నింటినీ శ్రీ సార్ చేయటమే కాక మనందరి శ్రద్ధ, సంస్కారాన్ని అనుసరించి involve చేయటం ద్వారా మనం చేయవలసిన, ఆచరించ దగ్గ సేవలను సూచించారు.


మనం చేయ వలసినది ఏమిటి ? :

ఇప్పుడు ఈ విశ్వ గురు సేవలో భాగంగా మరియు శ్రీ సార్ సూచించిన మార్గంలో నడవటానికి శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ అనుసంధానంగా ఎన్నో యజ్ఞ కార్యాలలో పాలు పంచుకోవచ్చు. ఎవరైనా ఈ యజ్ఞంలో ఎవరి ఆసక్తి, అవకాశం అనుసరించి వారు ఈ క్రింది ఉచిత భగవత్ సేవలలో భాగం కావచ్చు:

1. శ్రీ సార్ లెటర్ల ను హృదయ గతం చేసుకొని చదవటం
2. సార్ తమకు చేసిన మేలును, లెటర్లను శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ తో పంచుకోవటం
3. శ్రీ సార్ స్పీచ్లను ఒకొక్కటినీ విని, వాని summary క్లుప్తంగా / వాని సారాంశం వ్రాసుకోవటం
4. వీనిని theme ప్రకారం విభజించుకొని దానికి సంభందించిన వానిని మరింత శ్రద్ధగా పరిశీలించుకోవటం.
5. శ్రీ సార్, స్వామి, విశ్వ గురుడు మనలో ప్రతీ ఒక్కరికీ ఇచ్చిన అనుభవాలను హృదయగతం చేసుకుంటూ వివరంగా వ్రాసి పెట్టుకోవటం.
6. మనకు హృదయానికి హత్తుకునే సార్ speech లను, లేదా e-magzine లో మనం జత పరచుకునే సార్ speech లను పూర్తి గా విని వ్రాయటం.
7. శ్రీ సార్ మనకు, ఎందరికో వ్రాసిన లెటర్ లను టైపు కాని వానిని(google input tools) లో type చయవచ్చు.
8. శ్రీ సార్ జీవిత విధానం నుండి మనం నేర్చుకున్న వానిని, మనకు నేర్పిన వానిని గుర్తు చేసుకొని ఆ అనుభవాలను వ్రాసి పెట్టుకోవటం.
9. శ్రీ సాయి, స్వామి, మాస్టర్ వంటి మహాత్ముల చరిత్రలలోని ఆదేశాలకు శ్రీ సార్ జీవిత విధానంలో జరిగిన వానికి జత పరచుకుని అవగాహన దృడం చేసుకోవటం.
10. తరచు వీలు చేసుకొని గొలగమూడి దర్శించుకొని సార్, స్వామి సన్నిధిలో శ్రద్ధగా గడుపుతూ అచ్చట జరిగే నిష్కామ కర్మలో పాలు పంచుకుంటూ మన అవగాహన అనుభవాలను సోదర భక్తులతో పంచుకుని, వారి భావాలను గ్రహించి సత్సంగం చేసుకోవటం.
11. ముఖ్యంగా నిత్యం శ్రీ సార్, మాస్టారు కోరిన నిర్ణిత కాలాన్ని పూజ ద్వారా కాని, ఆరతుల ద్వారా కాని, మరో విధం గా నైనా సమర్పించడం
12. విద్యుక్త ధర్మంలో ధర్మాచరణ ముఖ్య ప్రాతిపదికగా జీవించటానికి సార్ కోరిన విధంగా శరీరాన్ని "చాకు" లాగ పెటుకొని గురు సేవకు మనను మనం ప్రిపేర్ చేసుకుంటూ సమర్పించుకోగలగటం.

పై అన్ని విధాలుగా మనం సామూహికంగా కృషి చేసి శ్రీ సార్ బిడ్డల మనిపించుకోవడానికి ఒక చక్కని ప్రాతిపతికగా ఈ e-magzine ను వినియోగించుకుంటూ విశ్వగురు సేవలో పాలు పంచుకుని శ్రీ సార్ ఆశిస్సులు పొందుదాం. **జై గురుదేవ దత్త!**

- ఇట్లు, మీ సాయి

|  |  |  |  |  |
|---|---|---|---|---|
| శ్రీ షిర్డీ సాయిబాబా | ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్ | శ్రీ సుబ్బరామయ్య సార్ | శ్రీ వెంకయ్యస్వామి | శ్రీ దర్గాస్వామి |

| | | |
|---|---|---|
| 1 | అవధూత లీల – (భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారి జీవిత చరిత్ర) | 40 రూ॥ |
| 2 | అవధూత లీల (ఇంగ్లీషు) Avadhuta Leela in English | 30 రూ॥ |
| 3 | అవధూత లీల (తమిళం) Avadhuta Leela in Tamil | 50 రూ॥ |
| 4 | అవధూత బోధామృతం - శ్రీ స్వామివారి బోధలు | 15 రూ॥ |
| 5 | శ్రీ స్వామి సన్నిధి – శ్రీ స్వామి వారితో వారి సేవకుల అనుభవాలు | 15 రూ॥ |
| 6 | భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి (ఇంగ్లీషు, చిన్నది) Bhagavan Sri Venkayya Swami(small)5 | రూ॥ |
| 7 | శ్రీ వెంకయ్యస్వామి (తమిళం, చిన్నది) Sri Venkayya Swami in Tamil (Small Book) | 5 రూ॥ |
| 8 | గురుస్తుతి | 7 రూ॥ |
| 9 | చూచి నేర్చుకో | 8 రూ॥ |
| 10 | శ్రీ మాస్టారుగారి బోధామృతం (నాకు తెలిసిన మాస్టారు(1,2భాగములు)-శ్రీ మాస్టారి మంచిమాట) | 40 రూ॥ |
| 11 | శ్రీ ధునివాలాదాదా చరిత్ర | 15 రూ॥ |
| 12 | శ్రీ శివనేశన్ స్వామిజీ దివ్యచరితము | 12 రూ॥ |
| 13 | శ్రీ బూర్లె రంగన్నబాబుగారి దివ్యచరితము | 8 రూ॥ |
| 14 | శ్రీమాధవదాసుగారి దివ్యచరిత్ర | 4 రూ॥ |
| 15 | శ్రీ పూండీ స్వామి వారి దివ్యచరిత్ర | 15 రూ॥ |
| 16 | శ్రీ యంత్ర దర్గాస్వామి వారి దివ్యచరిత్ర | 5 రూ॥ |
| 17 | శ్రీ నరోపా గారి జీవిత చరిత్ర | 2 రూ॥ |
| 18 | వార్తాలాపము | 150 రూ॥ |
| 19 | దైవం మానుష రూపేణ (దర్గాస్వామి చరిత్ర) | 30 రూ॥ |
| 20 | శ్రీ చాంవల్లిబాబా గారి దివ్యలీలలు | 7 రూ॥ |
| 21 | శ్రీ వెంకయ్యస్వామి ఆరతులు | 5 రూ॥ |
| 22. | శ్రీ శ్రీ శ్రీ వల్లి మస్తాన్‌బాబా గారి దివ్యలీలలు | 4 రూ॥ |

### 1 రూపాయి పుస్తకములు

1. శ్రీ వెంకయ్యస్వామి పూజ
2. శ్రీ స్వామివారి భజన పాటలు
3. నమ్మలేని నిజ సత్యాలు
4. నమ్మినవారికి సొమ్ము - నమ్మకుంటే దుమ్ము
5. స్మృతిమాత్ర ప్రసన్నాయ నమః
6. స్మృతి రహిత ప్రసన్నాయ నమః
7. సర్వ సమర్థుడు
8. వెన్నెలపూలు – శ్రీ వెంకయ్యస్వామి దివ్యత్వం
9. దివ్యలీలలు
10. బోధ యజ్ఞాయనమః
11. ధర్మమూర్తి
12. పిలిచిన పలికే దైవం
13. శ్రీ స్వామికృప
14. మానసబోధ
15. వాళ్ళు వుండేదాన్ని ఇక్క కదయ్యా మనసుండేది
16. స్వామి అనుగ్రహము
17. మాస్టరుగారి సత్సంగము
18. అమృత వాక్కులు
19. మృత్యువుపై భువన విజయము
20. శ్రీ భరద్వాజగారితో భక్తుల అనుభవాలు
21. శుద్ధ చైతన్యమే ఆనైన పూజ్య శ్రీ భరద్వాజ మాస్టారు గారు
22. శ్రీ మాస్టరు చూపిన సాయి మార్గం
23. శ్రీ దర్గాస్వామి వారి చరిత్ర – 2వ భాగము
24. శివుని ఆజ్ఞ
25. శ్రీ మాయి అమ్మ
26. శ్రీ కృష్ణయ్య స్వామి దివ్య చరిత్ర